

గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు

నిస్సహాయకులుగా

ప్రభుత్వ వైద్యశాలల్లో రోగి సహాయకులకు తప్పని బాధలు

● కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం ● రాత్రిళ్లు పరిస్థితి మరింత దయనీయం ● ఆసుపత్రుల్లో ఎక్కడా కనిపించని వెయిటింగ్ హాల్స్ ● నేలపైనే భోజనం, వార్డులో రోగి పక్కన కిందనే పడక ● తిరగని ఫ్యాన్లు, దోమల బెడద.. తప్పని పాట్లు

ఆంధ్రజ్యోతి విజిట్‌లో కళ్లకు కట్టిన సహాయకుల నిస్సహాయత

ఉన్న రోగానికి వైద్యం కోసం వెళ్తే.. కొత్త రోగం వచ్చిందని.. గతంలో సర్కార్ దావఖానాలకు వెళ్లిన రోగులు, వారి వెంట వెళ్లిన సహాయకులు అక్కడి వసతులు చూసి.. చెప్పుకునే వారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. వైద్యా నికి ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయి. ఆసుపత్రుల్లో వసతు లకు, వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులూ బాగానే వస్తున్నా యి. వైద్యులు, సిబ్బంది కూడా సరిపడానే ఉంటు న్నారు. దీంతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి రోగుల సంఖ్య కూడా పెరిగింది. అయితే వీరి వెంట వచ్చే సహాయ కుల బాధలు మాత్రం ఇక్కడ వర్ణనాతీతంగా ఉన్నాయి. అత్యవసర చికిత్సల సమయంలో రోగులు, ప్రసవానికి వచ్చే గర్భిణుల వెంట బంధువులు, కుటుంబ సభ్యులు వస్తుంటారు. పరిస్థితిని బట్టి.. రోగితో పాటు వార్డుల్లో వారు కూడా కొన్ని రోజులు ఉండాల్సి వస్తుంది. ఈ సమయంలో ఆసుపత్రుల్లో ఎలాంటి వసతులు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. వెయింట్ హాల్స్ ఏ ఆసుపత్రిలోనూ కనిపించడం లేదు. వార్డుల్లో ఇన్‌పేషంట్ వద్ద ఒకరిద్దరిని మాత్రమే సహాయంగా ఆసు పత్రి సిబ్బంది అనుమతిస్తున్నారు. వీరు రాత్రుళ్లు.. అక్కడే ఖాళీగా ఉండే రోగి బెడ్‌పైన, లేదా రోగి బెడ్ కింద నేలపై తమతో తెచ్చుకున్న చాపవేసుకుని పడుకుంటున్నారు. వారు భోజనం చేసేందుకు కనీస ఏర్పాట్లు కూడా లేవు. దీంతో నేలపై కూర్చుని భోజనం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల వరండాల్లో కనీసం ఫ్యాన్లు కూడా లేక దోమలతో కుట్టించుకుంటూ.. తమ వారి కోసం భరిస్తూ వేచి ఉంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జీజీహెచ్, ఏరియా వైద్యశాలలు, వంద పడకల ఆసుపత్రులను ఆంధ్రజ్యోతి పరిశీలించినప్పుడు.. రోగుల సహాయకుల నిస్సహా యత స్పష్టంగా కనిపించింది. తమ వాళ్ల వైద్యం కోసం వచ్చి.. తా ము రోగాల బారిన పడేలా ఉన్నామని కొందరు చెబుతు న్నారు. ప్రభుత్వం స్పందించి హాస్పటల్స్‌లో వేచి ఉండేందుకు కనీస వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

- గుంటూరు, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



గుంటూరు : గవర్నమెంట్ హాస్పటల్‌లో నేలపైనే నిద్రిస్తున్న రోగి సహాయకులు



నరసరావుపేట ఏరియా వైద్యశాలలో చలికి సర్దుకు పోతున్న రోగి, బంధువు

6



వేమూరు : కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగి పక్కనే కూర్చున్న సహాయకురాలు



చీరాల : గర్భిణుల వార్డు వద్ద దోమల్లో నేలపై పడుకున్న అటెండర్స్



రేపల్లె : ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు పొందుతున్న రోగులు

పూడా చైర్మన్‌గా మధుబాబు

నరసరావుపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పల్నా డు పట్టణాభివృద్ధి సంస్థ(పుడా) చైర్మన్‌గా మాచర్ల నియో జకవర్గానికి చెందిన చిరుమామిళ్ల మధుబాబు నియమితు లయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం నియామక ఉత్తర్వులు విడుదల చేసింది. మధుబాబు 2012 మాచర్ల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాల య్యారు. ఆయన తండ్రి చిరుమామిళ్ల నరసయ్య మాజీ సీఎం ఎన్‌టీఆర్ వద్ద చీఫ్ సెక్యూరిటీ అధికారిగా పని చేశారు. పార్టీలో క్రియాశీలకంగా మధుబాబు పనిచేస్తు న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి విజయానికి మధుబాబు తన వంతు కృషి చేశారు.



సీఎం చంద్రబాబుకు బొకే అందజేస్తున్న పూడా చైర్మన్‌గా నియమితులైన మధుబాబు

పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కేకే

◆ జనసేనకు ఈ పదవీ కేటాయించిన ప్రభుత్వం

నరసరావుపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లాకు చెందిన కల్యాణం శివ శ్రీనివాసరావు(కేకే) ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు విడుదల చేసిం ది. అత్యంత కీలక పదవిని కూటమి ప్రభుత్వం జనసేన నేతకు కేటాయించింది. జనసేన ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్‌గా కల్యాణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు.



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు బొకే అందజేస్తున్న కల్యాణం శివ శ్రీనివాసరావు

ఉపాధి మేతకు చెక్

● 29 వేల బోగస్ జాబ్ కార్డుల రద్దు
● ఈకేవైసీతో బయటపడుతున్న వైనం
● గ్రామ సభల్లో జాబితాలు వెల్లడి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్ పెడు తున్నారు. బోగస్ జాబ్ కార్డులను తొలగిస్తున్నారు. కొందరు ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలను అరికట్టే దిశగా కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీంతో జిల్లాలో సుమారు 29 వేల బోగస్ జాబ్ కార్డులను రద్దు చేశారు. జిల్లా అంతటా శనివారం గ్రామాల్లో సభలు నిర్వహించి రద్దు చేసిన జాబ్ కార్డుల జాబితాను వెల్లడించారు.

ఈకేవైసీతో బోగస్ కార్డులకు చెక్..

జాబ్ కార్డు కలిగిన ప్రతి ఉపాధి కార్మికులకు ఈకే వైసీ తప్పనిసరి చేయడంతో బోగస్ కార్డులు వెలుగు చూస్తున్నాయి. గ్రామ సభల్లో ఈకేవైసీ చేయించుకోని వారి జాబితాలను వెల్లడించారు. వీరందరూ తక్షణమే ఈకేవైసీ చేయించుకోవాలని.. లేకుంటే జాబ్ కార్డు రద్దు అవుతుందని చెబుతున్నారు. బోగస్ హాజరును నిరోధించేందుకు.. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్‌ఎంఎంఎస్) అమలులోకి వచ్చింది. దీంతో పాటు ఫేస్ ఆర్‌డీ యాప్‌ను సైతం అమలు చేస్తున్నారు. ఎన్‌ఎంఎంఎస్ యాప్‌లో ఉపాధి కూలీల జాబ్ కార్డు నంబరును ఎంటర్ చేసి, ఐరిష్, ఫొటోను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసుకున్న కూలీలను మాత్రమే ఇక నుంచి ఉపాధి పనులకు అనుమతిస్తారు. ఈ నెల ఆరంభం నుంచి.. కూలీలు పని ప్రారంభించే ముందు ఒకసారి, ముగిశాక మరోసారి వ్యక్తిగత ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అలా చేస్తేనే కూలీలకు వేతనాలు మంజూరవుతాయి.

78శాతం పూర్తి..

పల్నాడు జిల్లాలో 5,35,854 మందికి ఉపాధి జాబ్ కార్డులున్నాయి. ఇందులో ఆధార్ సీడెడ్ కార్డులు 5,26,752. ఇప్పటి వరకు 4,13,423 మంది కూలీలకు ఈకేవైసీ ప్రక్రియ పూర్తయింది. ఇది 78.49 శాతంగా నమోదైంది. ప్రారంభంలో ఈ ప్రక్రియ పరిగెత్తగా.. ప్రస్తుతం నత్తనడకన సాగుతోంది.



ఉపాధి పనుల్లో కార్మికులు (పాత చిత్రం)

పది పరీక్షల షెడ్యూల్ ఇలా..

● వివరాలు సరి చూసుకోవాలి ● డీఈవో ఎల్ చంద్రకళ



నరసరావుపేట టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ప్రకటించారని పల్నాడు డీఈవో ఎల్ చంద్రకళ శనివారం తెలిపారు. 2026 మార్చి 16 నుంచి 2026 ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.45 గంటల వరకు పరీక్షల సమయం అని వివరించారు. 2026 మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1, 18న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఫిజిక్స్, 28న బయాలజీ, 30న సోషల్, 31న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2, ఏప్రిల్ 1న ఎస్‌ఎస్‌సీ ఒకేషనల్ కోర్స్ ఎగ్జామ్స్ జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు తమ వివరాలు పాఠశాల రికార్డుల్లో ఉన్న విధంగా ఉన్నాయో లేదో వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాలని అన్నారు. ఒకవేళ విద్యార్థుల వివరాలు తప్పుగా నమోదయి ఉంటే ఆధార్ కార్డు సరిచేసుకొని, ఆపార్ ఐడీ, యుడైస్ వెబ్‌సైట్‌లో తప్పులు సరి చేసుకోవడానికి పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించిందన్నారు. పరీక్షల అనంతరం ఎటువంటి తప్పులు సరిచేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. 10వ తరగతిలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ ఫీజు వసూలు చేసే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే డబ్ల్యులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ బీఎస్‌ఈ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే ఫీజలు చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్ చంద్రకళ తెలియజేశారు.



పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారుతో కలిసి కోడి పందేలను వీక్షిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

పౌరుషంతో పోరాడిన కోళ్లు

● వీరారాధన ఉత్సవాల్లో నాలుగోరోజు కోడిపోరు ● పాల్గొన్న ఎంపీ లావు, సినీ నటుడు బండ్ల గణేష్

6

భట్రరాజు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా సరికొండ

సత్తెనపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సత్తెనపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ సరికొండ వెంకటేశ్వరరాజును రాష్ట్ర భట్రరాజు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సరికొండ వెంకటేశ్వరరాజు తెలుగుదేశం పార్టీలో తెలుగు యువత జిల్లా కార్యదర్శిగా, సత్తెనపల్లి క్లస్టర్-2 టీడీపీ ఇన్‌చార్జ్‌గా, 12వ వార్డు మాజీ కౌన్సిలర్‌గా పని చేశారు. వెంకటేశ్వరరాజును గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. అయినప్పటికీ నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వెంకటేశ్వర రాజును పార్టీ అధిష్ఠానం గుర్తించి రాష్ట్ర స్థాయి పదవిని కట్టబెట్టింది. ఈ సంద ర్భంగా వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మంత్రి గొట్టిపాటి రవి కుమార్, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లో మొట్ట మొదటి సారిగా సత్తెనపల్లి నియోజక వర్గానికి చైర్మన్ పదవి దక్కింది.



మంత్రి నారా లోకేశ్‌తో సరికొండ వెంకటేశ్వరరాజు

రూ.కోటి కొట్టేశారు

● జొన్నలగడ్డ సొసైటీలో రుణాల కుంభకోణం
● లెక్క తేల్చిన అధికారులు
● కార్యదర్శి, గుమస్తా చేతివాటం
● సహకార బ్యాంకు మేనేజర్లకూ నోటీసులు
● 12న రైతులతో సమావేశం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలం జొన్నలగడ్డ సహకార సంఘంలో ఉద్యోగులు రూ.కోటి కొ ట్టేసినట్లు విచారణలో లెక్క తేలింది. రైతులు చెల్లించిన రుణ నగదును.. బ్యాంకుకు జమ చే యకుండా ఉద్యోగులు స్వాహా చేశారు. వైసీపీ హ యాంలో కొందరు అధికారుల సహకారంతోనే ఈ రుణాల స్కాం జరిగిందంటున్నారు. ఈ వ్యవహా రంలో ఇద్దరు బ్యాంకు మేనేజర్లకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. వైసీపీ హయాంలో సొసైటీ చైర్‌పర్సన్లుగా పనిచేసిన ఇద్దరికి కూడా సహకార శాఖ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. వచ్చే నెల 12న సొసైటీ కార్యాలయంలో రైతులతో సమా వేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు.

ఇద్దరు ఉద్యోగులే..

రైతులు చెల్లించిన రుణాలను బ్యాంకుకు జమ చేయకుండా సొసైటీ కార్యదర్శి నంద్యాల వీరారెడ్డి, ఉద్యోగి తనుబుద్ధి కృష్ణారెడ్డి స్వాహా చేసినట్లు విచారణలో వెల్లడైందని సదరు అధికారులు తెలిపారు. వీరారెడ్డి రూ.85 లక్షలు, కృష్ణారెడ్డి రూ.15 లక్షలు రైతుల నుంచి వసూలు చేసి.. రుణ ఖాతా లకు జమచేయలేదని తేల్చారు. ఈ స్కాంకు సంబంధించి సదరు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. వీరిపై పోలీసు లకు ఫిర్యాదు చేయలేదు. దీంతో మోసపోయిన రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటు న్న దాఖలాలు లేవన్న విమర్శలొస్తున్నాయి. రుణ స్కాంలో 120 మందికి పైగా బాధిత రైతులు ఉన్నట్లు నివేదిక సమాచారం. రుణ చెల్లింపులకు.. రశీదు అడిగితే ఇస్తాములే.. అంటూ దాట వేసుకుంటూ వచ్చారని బా ధితులు విచారణ అధికారులకు తెలిపారు. రుణాలకు సంబంధించిన ఫైళ్లను కూడా మాయం చేసినట్లు చెబుతు న్నారు. రైతులు చెల్లించిన సొమ్ము జమ కాలేదని బ్యాంకు మేనే జర్ గుర్తించడంతో.. ఈ అక్రమాలు బయటకు వచ్చా యి. కొందరు బ్యాంకు అధి కారుల సహకారంతోనే కార్య దర్శి అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధా రించారు.



జొన్నలగడ్డ సొసైటీ కార్యాలయం

నిస్సహాయకులుగా

- ప్రభుత్వ వైద్యశాలల్లో రోగి సహాయకులకు తప్పని బాధలు
- కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం
- రాత్రిళ్లు పరిస్థితి మరింత దయనీయం
- ఆంధ్రజ్యోతి విజిట్‌లో.. సహాయకుల నిస్సహాయత


రేపల్లె ఆసుపత్రిలో రోగులు

రోగి బెడ్డుపైనే నిద్ర

వేమూరు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగి సహాయకులు బస చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు లేవు. రోగి పడక పక్కనే.. ఉన్న ఖాళీ బెడ్డుపైనే సహాయకులు పడుకుంటున్నారు. ఖాళీ లేని పక్షంలో నేలపైనే తమతో తెచ్చుకున్న చాప వేసుకుని నిద్రిస్తున్నారు. ప్రభుత్వ పరంగా భోజన వసతి లేని కారణంగా.. హోటల్ లేదా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకుంటున్నారు.

చీరాల: స్థానిక పెద్దాసుపత్రిలో 100 పడకలున్నాయి. మరో 50 పడకలతో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయి. చీరాల, వేటపాలెం, పర్చూరు, మార్టూరు తదితర మండలాల నుంచి నిత్యం అత్యవసర, సాధారణ చికిత్సల కోసం రోగులు వస్తుంటారు. ప్రతీరోజు 350 నుంచి 500 వరకు ఓపీలు ఉంటాయి. అయితే గర్భిణులు, దీర్ఘకాలిక, ప్రమాదాలకు గురైన

డీఎంహెచ్ఓ కార్యాలయంగా..

బాపట్ల: బాపట్ల పట్టణంలోని ఏరియా వైద్యశాలలో రోగుల సహాయకులు ఉండేందుకు షెల్టర్ లేదు. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకు వంద పడకల ఆసుపత్రిలో.. రోగులతో వచ్చేవారు మాత్రం పడిగాపులు పడాల్సిందే. రాత్రిళ్లు రోగి వద్ద ఒక సహాయకుడిని మాత్రమే ఉంచుతారు. ఎక్కువమంది వస్తే ఆపరేషన్ థియేటర్ ఎదుట వరండాలో, ఓపీ విభాగం దగ్గర నేల పైన, ఆసుపత్రి ఎదురు రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలపైన కూర్చొని ఉండాల్సిందే. గతంలో రోగుల సహాయకులకు ఆసుపత్రి ప్రాంగణంలో వెయిటింగ్ హాలు నిర్మించారు. బాపపట్ల జిల్లా అయిన తర్వాత దానిని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంగా మార్చేశారు.

తప్పని అవసస్థలు..

రోగులకు వైద్యం అంతంత మాత్రంగా ఉంది. రోగుల సహాయకులకు ఇక్కడ వసతి దయనీయంగా ఉంది. రాత్రిళ్లు కాసేపైనా.. పడుకునేందుకు అనువైన స్థలం లేదు. ఫ్యాన్ల సౌకర్యం కూడా లేదు. దీంతో దోమలతో కుట్టించుకుంటూనే వారు వేచి ఉంటున్నారు. అంతేకాకుండా.. ఆంధ్రజ్యోతి విజిట్‌లో హాస్పిటల్ గోడ పక్కన కాలం చెల్లిన మందులు ఇష్టారీతిగా పడేసి ఉండడం కనిపించింది.

వరండాలో కిందే భోజనం

సత్తెనపల్లి: సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో రోగుల సహాయకుల కోసం ప్రత్యేకంగా వెయిటింగ్ హాల్ లేదు. వారు భోజనం చేసేందుకు కనీసం బల్లలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వరండాలోనే భోజనం చేస్తున్నారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల నుంచి వైద్యం కోసం నిత్యం రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. మెడికల్, సర్జికల్, చిన్న పిల్లలు, గర్భిణుల వార్డుల్లో నిత్యం 80 మందికి తగ్గకుండా ఇన్ పేషెంట్లు ఉంటారు. వీరికి సహాయకులుగా ఒకరిద్దరు వస్తుంటారు. వీరు వేచి ఉండే ప్రదేశాల్లో కనీసం ఫ్యాన్‌లు కూడా లేకపోవడంతో.. ఆస్పత్రి హెడ్ నర్సు బంగారు పాప దాతల సహకారంతో రెండు ఫ్యాన్‌లు కూడా ఏర్పాటు చేయించారు.

పేరుకే పెద్దాస్పత్రి.. నిలువ నీడ కరువు

గుంటూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన గుంటూరు సర్వజన ఆస్పత్రి(పెద్దాస్పత్రి)లో రోగుల వెంట వచ్చే సహాయకులకు నిలువ నీడ కరువైంది. జీజీహెచ్‌లో తగిన వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత చలికి గజగజ వణికిస్తున్న చలిలో దోమకాటులకు గురవుతూ.. ఆస్పత్రి ఆవరణలో ఆరుబయట ఏర్పాటు చేసిన బల్లలపై నడుం వాలుస్తున్నారు. కొందరైతే నడకదారుల్లో కిందనే ఊడ్చుకుని నిద్రకు ఉపక్రమిస్తున్నారు. అయినప్పటికీ వాళ్లపై దయ చూపకుండా సెక్యూరిటీ గార్డులు చీత్కరించుకొంటున్నారు. జీజీహెచ్‌కు ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా ప్రకాశం, కృష్ణ జిల్లాల నుంచి కూడా రోగులు చికిత్స కోసం వస్తుంటారు. క్రిటికల్ కేసులను ప్రైవేటు ఆస్పత్రుల్లో చేర్చుకోరు. దాంతో వారికి జీజీహెచ్ తప్పా మరో ప్రత్యామ్నాయం లేదు. దాంతో నిత్యం రాత్రి వేళ వందల సంఖ్యలో రోగుల సహాయకులు ఆస్పత్రికి వస్తున్నారు. వార్డులలో రోగుల వెంట ఒక సహాయకుడిని మించి సిబ్బంది ఉండనీయడం లేదు. ప్రభుత్వం ఒక డైనింగ్ హాల్‌ని జీజీహెచ్‌లో నిర్మించింది. గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ జీజీహెచ్‌లో రోగుల సహాయకుల విశ్రాంత భవనం కోసం రూ.2 కోట్ల నిధులు అందజేశారు. కోటి రూపాయలు తన ఎంపీ లాడ్స్ నుంచి నుంచి, మరో రూ.కోటి తన వ్యక్తిగత ట్రస్టు నుంచి అందజేశారు. జీజీహెచ్ ఆవరణలో రెండు అంతస్థులతో రోగి సహాయకుల విశ్రాంతి భవన నిర్మాణం చేపట్టారు. 80 శాతం నిర్మాణ పనుల పూర్తయ్యాయి. ఇటీవల ఆ భవనంలో జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం సిబ్బందికి కేటాయించారు.

పౌరుషంతో పోరాడిన కోళ్లు

- వీరారాధన ఉత్సవాల్లో నాలుగోరోజు కోడిపోరు
- మాచర్ల కోడితో ఎమ్మెల్యే జూలకంటి
- గురజాల కోడితో కొమ్మాలపాటి

కారంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పల్నాడు వీరారాధన ఉత్సవాల్లో నాలుగో రోజైన శనివారం కోడి పోరును విజయవంతంగా నిర్వహించారు. తొలుత పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారును మేళతాళాలతో ఇంటి నుంచి ఊరేగింపుగా కోడిపోరు ప్రదేశానికి తీసుకొచ్చారు. నాయకురాలు నాగమ్మ వేషంను యాదవ వీరాచార వంతుడు కట్టాడు. బ్రహ్మనాయుడుగా పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు కూర్చున్నారు. మాచర్ల వైపు బ్రహ్మనాయుడు తరుఫున మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడి, గురజాల వైపు నాయకురాలు నాగమ్మ తరుపున టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ నిలిచారు. మాచర్ల కోడి చిట్టుమల్లును ఎమ్మెల్యే జూలకంటి అందుకున్నారు. గురజాల కోడి శివంగి డేగను కొమ్మాలపాటి చేతబట్టారు. అనంతరం కోళ్లను పందేనికి ఉసిగొల్పారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఖడ్గం, డాల్‌ను చేతబూనారు. టీడీపీ యువనేత జూలకంటి గౌతమ్‌రెడ్డి, సినీ నటుడు బండ్ల గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కుట్రపన్ని..అరణ్యవాసానికి పంపి..

ఆనాడు మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకోవడానికి నాగమ్మ కుట్ర పన్ని కోడి పందేనికి బ్రహ్మనాయుడును ఉసిగొల్పుతుంది. జూద వ్యసనుడైన బ్రహ్మనాయుడు కోడి అందుకు సిద్ధమవుతాడు. తొలి, మలి పందెంలో బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లు గెలువగా, ముచ్చటగా మూడో పందెం వేద్దామని నాగమ్మ పట్టుబడుతుంది. ఈ పందెంలో ఓడిన వారు 14 ఏళ్ల రాజ్యం వదలి అరణ్యవాసం చేయాలని నిబంధన పెడుతుంది. నాగమ్మ నల్గొండ జిల్లా నుంచి తెప్పించిన శివంగి డేగ పందెంలో చిట్టిమల్లు దాటికి తట్టుకోలేకపోతోంది. అప్పటికే గంగవరం కట్టుబోతుల వారిని పిలిపించిన నాగమ్మ మంత్రాక్షితలు చిట్టుమల్లుపై చల్లమని ఆదేశిస్తోంది. బ్రహ్మనాయుడు చూపు కోడిపై ఉన్నంత వరకు మంత్రాక్షితలు పనిచేయవని కట్టుబోతుల వారు చెబుతారు. ఆయన చూపు మరల్చడానికి నాగమ్మ తన చీరపై కుంకుడు బురుజు పోసుకొని బహిష్టయినట్లు నాటకం ఆడుతుంది. దీక్షా పరుడైన బ్రహ్మనాయుడు బహిష్టయిన వారి మొహం చూడకూడదని మొహం తిప్పుకుంటాడు. కట్టుబోతుల వారు చిట్టిమల్లుపై మంత్రాక్షితలు చల్లుతారు. దీంతో చిట్టిమల్లు నేలకొరిగిపోతుంది. నాగమ్మ కోడి గెలిచినట్లు ప్రకటిస్తారు. అరణ్య వాసానికి వెళ్లాలని నిర్ణయిస్తారు. ఈ పోరు తిలకించడానికి వచ్చిన ప్రజలు ఆసనాలుగా రాళ్లు వేసుకోగా.. అవి ఇప్పటికీ రెంటచింతల మండలం పాలువాయి వద్ద గుట్టలుగా ఉన్నాయి. ఈ గాథను వీరావిద్యావంతులు గానం చేశారు.


కోడి పుంజులతో ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటి

కొణతాల ఊరేగింపు

వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతుల పూర్వీకుల ఆయుధాలకు గంగధార మడుగులో స్నానమాచరింపజేశారు. వాటిని అలంకరించి చెన్నకేశవ, అంకాళమ్మ ఆలయాల్లో తీర్థం స్వీకరించి గ్రామోత్సవం జరిపారు. బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద కత్తి సేవ చేశారు. పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారుతో కోడిపోరు ఘటనా స్థలానికి వీరాచారవంతులు తమ కొణతములతో వచ్చి నిలబడ్డారు. వీరాచార పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్‌కుమార్ అయ్యవారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు చప్పిడి రాము, తండా మస్తాన్‌జాని, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బూసా రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


కోడి పందేల ఉత్సవంలో సినీ నటుడు గణేష్


కోడిపోరును గానం చేస్తున్న వీర విద్యావంతుడు

రెండు పళ్ల విభాగంలో పల్నాడు ఎడ్ల సత్తా

కారంపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నూతన బస్టాండ్ సమీపంలో శనివారం రెండు పళ్ల విభాగంలో ఎడ్ల బండ లాగుడు పోటీలు జరిగాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లజత 3,330 అడుగులతో ప్రథమస్థానం కైవసం చేసుకుంది. ముప్పాళ్ల మండలం, మాదలకు చెందిన పొన్నబోయిన భరత్ యాదవ్ ఎడ్లజత ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా కంభం మండలం యర్రబాలేనికి చెందిన వెంకటగిరి హేమలత నాయుడు, బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన తేజశ్రీరెడ్డి సంయుక్త ఎడ్లజత తృతీయ స్థానంలో నిలిచాయి. నరసరావుపేటపేట మండలం దొండపాడుకు చెందిన యర్రం రాజశేఖర్, యశ్వంత్ ఎడ్లజత, అమరావతి మండలం జిడుగుకు చెందిన భూపతి శ్రీనివాసరావు, బెల్లంకొండ మండలం మాచాయపాలేనికి చెందిన గౌరు కార్తికేయ ఎడ్లజత, మాచవరం మండలం మల్లవోలుకు చెందిన ఘంటా రమ్యనాయుడు ఎడ్లజత తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి. కాపు సంఘ నేత సంగినేని బాలకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. సొసైటీ చైర్మన్ నాగారపు రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శేషగిరిరావు, జక్కా నరసింహారావు, అమరయ్య, మాజీ ఎంపీపీ నాగుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీయూ విద్యార్థుల కొలువులు


ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో వర్సిటీ అధ్యాపకులు

పెదకాకాని, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన 131 మంది విద్యార్థులు కియా, ఇన్ఫోసిస్‌లలో ఉద్యోగ నియామకాలు పొందారని వర్సిటీ ప్రో చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ అకాడమీ (అపేట) ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థ నిర్వహించిన మహిళా ఉద్యోగ మేళాలో ఇన్ఫోసిస్ సంస్థకు 69 మంది, నేషనల్ అప్రెంటిస్‌ప్ ప్రమోషన్ స్కీమ్ (న్యాప్స్)ద్వారా కియా సంస్థకు 62 మంది విద్యార్థులు ఉద్యోగ నియామకాలకు ఎంపికైనట్లు చెప్పారు. మెకానికల్, ఈసీఈ, ఈఈఈ ఇంజనీరింగ్ కోర్ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా 64 మంది నియామకాలు సాధించడం సంతోషకరమన్నారు. ఇన్ఫోసిస్‌లో రూ.3.6 లక్షల నుంచి రూ.9.5 లక్షలు, కియాలో శిక్షణా సమయంలో రూ.2.5 లక్షల వార్షిక వేతనం పొందారని తెలిపారు. నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ వై. మల్లికార్జునరెడ్డి. ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ. వెంకటేష్ అభినందించారు.

గింజ మొలకలో కాంతి కీలకపాత్ర

- ఆచార్య సౌరబ్ దత్త

ఏఎన్‌యూ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గింజ మొలకలో వెలుతురు కీలక పాత్ర పోషిస్తుందని భోపాల్‌లోని ఐఐఎస్ఈఆర్ ఆచార్యులు సౌరబ్ దత్త పేర్కొన్నారు. ఏఎన్‌యూలో అటవీ, బోటనీ, మైక్రోబయాలజీ విభాగాలు సంయుక్తంగా ఫారెస్ట్ సర్క్యులర్ బయో ఎకానమీ అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన ఒకరోజు అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆచార్య సౌరబ్ దత్త విచ్చేసి, మాట్లాడారు. సీడ్ అభివృద్ధిలో బీబీఎక్స్ ప్రోటీన్ ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. అతిథులు విజయవాడ ఇందిరా గ్రీన్ టెక్ సంస్థ సీఈవో బి.వెంకటేశ్వర్లు, మారా సాంకేతిక వర్సిటీ ఆచార్యులు లీ సేగ్ హువా, ఏపీ ఎస్ఆర్ఎం అధ్యాపకులు డాక్టర్ రంగబాసీయం, సదస్సు కన్వీనర్ ఆచార్య మల్లికార్జున, కార్యదర్శి ఆచార్య ఉమామహేశ్వరరావు ప్రసగించారు.

అనకాపల్లి కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ బాజీ

గుంటూరు సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అనకాపలిలోని 9వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఎం.నూకరాజు మృతికి కారణం అయిన మునిసిపల్ కమిషనర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ బాజీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అనకాపల్లి జోన్ కమిషనర్‌గా పని చేస్తున్న కె.చక్రవర్తి సచివాలయం ఉద్యోగుల పట్ల అత్యంత అమానవీయంగా ప్రవర్తించడం వల్లే నూకరాజు ఒత్తిడికి లోనయ్యి మృతి చెందారని ఆరోపించారు. గతంలో అదే కార్యాలయంలో పని చేస్తున్న మరో శానిటరీ అసిస్టెంట్ కూడా అదే పద్ధతిలో మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

5న అర్హత పరీక్ష

గుంటూరు(విద్య), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు డిసెంబరు 5న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.మయూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని బీసీ స్టడీ సర్కిల్‌లో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత శిక్షణకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు గుంటూరు రాజాగారితోటలోని బీసీ స్టడీసర్కిల్(0863- 2358071)లో సంప్రదించాలన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00

భక్తులు మెచ్చేలా ఆలయ అభివృద్ధి

- పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్


తులాభారం పూజ చేస్తున్న మంత్రి

తెనాలి అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వైకుంఠపురాన్ని భక్తులు మెచ్చేలా తీర్చిదిద్దుతామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో దాతల సహకారం ద్వారా రూ.72 లక్షలతో నిర్మించిన పొంగలి షెడ్లు, కేశ ఖండనశాలను శనివారం ఆయన ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తులాభారం ప్రారంభించి పూజలు చేశారు. నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను సన్మానించారు. కుమార్ పంప్స్ ఎండీ కొత్త సుబ్రహ్మణ్యం, ఈవో అనుపమ, కౌన్సిలర్ దీవి అనిత, పాలక మండలి సభ్యులు, అర్చకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మార్కెట్ సెంటర్‌లోని సీతారామస్వామి ఆలయంలో దేవదాయ నిధులు రూ.92 లక్షలతో నిర్మించిన శ్రీ రామ సదన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈవో అమర్‌నాథ్, అర్చకులు పాల్గొన్నారు.

పెరిగిన డైట్ చార్జీలు

సత్తెనపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన పథకం డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని ఎంఈవో శ్రీనివాసరావు శనివారం తెలిపారు. విద్యార్థులకు మరింత నాణ్యతగా భోజనం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.45 చెల్లించగా ఇప్పుడు దానిని రూ.6.19కి పెంచిందన్నారు. గతంలో కంటే 74 పైసలు అదనమని వెల్లడించారు. ఆరు నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు గతంలో రూ.8.19 చెల్లించగా దీనిని రూ.9.29కి పెంచిందన్నారు. గతం కంటే రూ.1.15 ఎక్కువన్నారు. డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం లభించడంతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు సైతం ప్రయోజనం దక్కనుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కల్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి పెమ్మసాని


మండపం ప్రారంభిస్తున్న మంత్రి

కొల్లిపర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మండల పరిధిలోని కుంచవరంలో శ్రీవారాహి అమ్మవారి ఆలయ కల్యాణ మండపాన్ని శనివారం ప్రారంభించారు. అమ్మవారి దేవాలయాన్ని నిర్మించిన తన్నీరు శ్రీనివాసరావు దేవాలయం, కల్యాణ మండపం ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి చేస్తామని చెప్పడం సంతోషించతగ్గ విషయమని అభినందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, వంగా సాంబిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామాల పర్యటన: ఎమ్మెల్యే ప్రవీణ్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజల వద్దకు ప్రవీణ్ పేరిట నియోజకవర్గ పరిధిలో గ్రామాల పర్యటనకు సిద్ధమవు తున్నట్టు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి, వివరాలు వెల్లడించారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి వంద రోజులు.. 100 గ్రామాలకు వెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసామని చెప్పారు. ఆదివారం క్రోసూరు మండలం ఎర్రబాలెం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. టీడీపీ నాయకుడు వెన్నా సాంబశివారెడ్డి, అచ్చంపేట, అమరావతి మండలా టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.



గుంటూరు : కీర్తన	రేపల్లె : రాజ్యలక్ష్మీ
గుంటూరు : బాలీవుడ్	మంగళగిరి : అన్నపూర్ణ
గుంటూరు : ఫోనిక్స్‌మాల్ (మైత్రి)	ఉండవల్లి : రామకృష్ణ
గుంటూరు : వి ప్లాటినో	బాపట్ల : విజయకృష్ణ
గుంటూరు : జె.ఎల్.ఈ.సినిమాస్	పొన్నూరు : శ్రీలక్ష్మీ
ఒంగోలు : గోపి	పిడుగురాళ్ల : అశ్విని
ఒంగోలు : రవిప్రియమాల్	సత్తెనపల్లి : సాయికృష్ణ
తెనాలి : సంగమేశ్వర	వినుకొండ : కీర్తిడీలక్స్
నరసరావుపేట : గీతామల్టీప్లెక్స్	మాచర్ల : వెంకటేశ్వర
చీరాల : సురేష్‌మహల్	అద్దంకి : మిని VNS

Vamsi Nandipati Entertaiment LLP release



సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

- తెనాలి చెంచుపేట, శ్రీ వెంకటేశ్వర HP గ్యాస్ ఏజెన్సీ నందు కంప్యూటర్ వచ్చిన లేడీస్టాఫ్ ఆఫీస్‌లో, మెకానిక్ వెంటనే కావలెను. సెల్ : 7032908705. AJG-269474
- గుంటూరులో పనిచేయుటకు ఎటువంటి దురలవాట్లు లేని మంచి ఆరోగ్యవంతుడైన మర్యాద తెలిసిన కారు డ్రైవర్ మరియు పర్సనల్ అసిస్టెంట్ కావలెను. వ: 35 సం॥లోపు, అర్హత : డిగ్రీ, సంప్ర॥ 90634 62111. AJG-0267471
- గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Senior Accountant గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 30,000/- నుండి 35,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు : B.Com/ M.Com, M.S.Office, వయస్సు : 30 To 45 సంవత్సరములు పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 89784 80429. SPA-6282
- గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము : 10,000/- నుండి 13,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును), విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 91000 24059. SPA-6279
- TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938. AJG-239731
- తెనాలి సన్‌రైజ్ కార్ కేర్ నందు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కలిగిన మేనేజర్, కార్ వాషింగ్ చేయుటకు సర్వీసింగ్ బాయ్స్, అనుభవం గల కార్ మెకానిక్, వర్కర్ తెనాలి పరిసరాల ప్రాంతాల వారు కావలెను. సెల్ : 9985982838 AJG-249470
- గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు : 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 89784 80429. SPA-6268

లీకేజీ సమస్యలా?

- బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-0267417

బోర్ వెల్స్

- విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10332

అమ్మకము

- కోటి గ్రానైట్స్ - న్యూ స్టాక్, Export Finished, బల్క్ స్టాక్ గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక డిస్కౌంట్, సాయిబాబు రోడ్, కొరిటెపాడు, గుంటూరు. సెల్ : 94402 49796 AJG-249441

రియల్ ఎస్టేట్

- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మన్నెవైనా ప్లాట్లు అ/కొ. సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత, Ph: 9492770739. SAAA-951
- 42 లక్షలకే బ్రాడీపేట 2/21లో 65 గజాల G+1 ఇల్లు, కోబాల్‌పేటలో 320 గజాల దాబా, అమరావతి రోడ్డులో రాగూర్ రైస్ మిల్ వెనుక 280 గజాల స్థలం అమ్మకం. సెల్ : 93810 60509 AJB-259776
- శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥ అమ్మ॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళినగర్ 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, 98490 38672, 81869 46260. AJG-264763
- గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సం॥ అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సం॥లకు 10% అద్దె పెరుగదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు - గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్ర॥ మానస సెల్ 89774 58385. AJO-0268072

పొలం అమ్మకము

- 15.55 ఎకరములు తూ : తారు రోడ్, కరెంట్, బోర్లు, ప్రహరీ, బిల్డింగ్ భూమి అమ్మబడును. రావినూతల గ్రామం, కోరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా. సంప్ర॥ 9490122145 AJG-0267482

స్థలం అమ్మకము

- తెనాలి, చెంచుపేట టీటీడీ కళ్యాణ మండపం ప్రక్క రోడ్డులో 389 చ.గ. స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 98491 85750, 79896 72718. AJG-249095
- గుంటూరు మహాత్మా గాంధి ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1 ఏరియాలో ఇండ్ల మధ్యలో 121 గజాలు స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. సెల్ : 94949 64459 SPA-6260

PLOT FOR SALE

- For sale of 40x60 rectangular 267 Sq Yards west facing corner bit with south road also at Venkataramana colony, Guntur. Cell: 94400 74770 AJR-240419
- కొండవీడు ఇస్కాన్ టెంపుల్ స్పైసెస్ పార్క్, ఏపీ ప్రభుత్వ లాజిస్టిక్ పార్క్, వినోదక్రీడల ప్రాంత పరిధిలో గల జయకృష్ణ బృందావనం వెంచర్ 60' రోడ్‌కు CRDA అప్రూవ్డ్ ప్లాటు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర॥ 90523 65959. AJG-249440

బిల్డింగ్ అమ్మకము

- 500 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ అమ్మబడును. బోరింగ్ పంపు సెంటర్, AT-అగ్రహారం, ఆంధ్రాబ్యాంక్ వద్ద తూ : 52, ప : 40, ఉ: 105, ద:102, సంప్ర॥ 9490122145 AJG-0267483

FLAT FOR SALE

- 12 సం॥లు రెంటల్ అగ్రిమెంట్ కమర్షియల్ ఫ్లాట్స్ 2 & 3 BHK ఫ్లాట్స్ Sft Cost 3999/- మాత్రమే 80% బ్యాంకులలోన్ సౌకర్యం కలదు. IRR ఫేజ్-3, గుంటూరు. 9701486924. AAA-10181
- గుంటూరు, క్రిష్ణనగర్ 1వ లైను నందు 2BHK ఫ్లాట్ ఉత్తర ఫేసింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. సంప్ర॥ సెల్ :98481 33810. AA-323
- గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కౌంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణనగర్, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ ఆర్కేడ్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్ మొత్తం 5. 2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552. RK-632
- అమరావతి రోడ్డు, BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతినగర్, 2వ లైను నందు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK (1818 Sft) లగ్జరీ ఫ్లాట్ ముకుంద రెసిడెన్సీ నందు అమ్మకం. 9493445666. AA-315

జ్యోతిష్యాలయం

- పండిట్, ఏ.శుకర్ శాస్త్రి (శ్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్) త్రికాల భద్రకాళి అఘోరి పూజ 108 శాతశత గ్రంథం ద్వారా, విద్యా ఉద్యోగం భార్యాభర్తల గొడవలు, స్త్రీ పురుష ప్రేమ వివాహము, వ్యాపార లాభనష్టాలు కోర్టు కేసులో ఎలాంటి సమస్యలు ఉన్న రెండు రోజుల్లో ఫోన్ ద్వారా పరిష్కార మార్గము చెప్పబడును. సంప్ర॥ సెల్ 9866296858 AJO-0268454

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

అద్దెకు

- చిలకలూరిపేటలోని కుమ్మర కాలనీ నందు స్కూల్, హాస్పటల్, కోచింగ్ సెంటర్ వగైరాలకు 4280 చ.అ. G+1, 10 గదులు గల బిల్డింగ్ అద్దెకు కలదు. Cell : 9885342338. AJG-0267420
- గుంటూరు సిటీలోని శ్యామలనగర్ మెయిన్ రోడ్డు 12వ లైన్ నందు 1800 Sq.F గల గోడౌన్ మరియు ఆఫీస్ అద్దెకు కలదు. సంప్ర॥ 98481 12366 AJG-0267419

కమర్షియల్

- హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్‌అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు కలదు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. ✆ 94905 11849 AJB-235771

బిల్డింగ్ డిమాలిష్

- పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగల కొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 98494 81424, 80746 77449. AJG-0267464

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11225 | 99854 01330 | 99854 01690 | 99854 77867

27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మాచవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి శనివారం తెలిపారు. ఎంపీపీ దారం అమ్ములమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

జాబ్ కార్డుగల వారు ఈకేవైసీ చేయించుకోవాలి

సత్తెనపల్లి రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం జాబ్ కార్డుగల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో పీవీ నారాయణ అన్నారు. జాబ్‌కార్డుల తొలగింపుపై అభ్యంతరాలు, నూతన జాబ్‌కార్డుల మంజూరుపై మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డుకు ఈకేవైసీ ప్రక్రియను ఇప్పటికే పూర్తిచేశామన్నారు. తొలగించిన జాబ్‌కార్డుల వివరాలను ప్రతి గ్రామంలో మూడుచోట్ల ప్రభుత్వ కార్యాలయాల వద్ద అంటించామన్నారు. తొలగింపు జాబితాపై గ్రామసభల్లో చర్చించి కొత్త జాబ్‌కార్డులకు దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన

బెల్లంకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వెంకటాయపాలెం గ్రామస్తుల కల నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు దక్కిందని గుంటూరు మిర్చియార్డు చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. శనివారం బెల్లంకొండ మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెం- వెంకటాయపాలెం బీటీ రోడ్డు నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాయపాలెం గ్రామస్తులు ఎమ్మెల్యేని కలసి సమస్యలను వివరించారు. దీనిలో భాగంగానే నేడు పనులను ప్రారంభిస్తున్నట్టు వెన్నా పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, రాయపాటి సురేష్‌బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్‌షరీఫ్, ఆసుల జగన్, టీడీపీ నాయకులు ఓర్చు ఆనంద్, అక్కల సుబ్బారెడ్డి, డాక్టర్ హనుమంతరావు, పీఎస్‌కే రసూల్, భూక్యా శ్రీనివాస్ నాయక్, మేకం భాస్కరరావు, బిట్రగుంట సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీరామ్మూర్తి, బ్రహ్మారెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

వంద గ్రామాలు - వంద రోజులు.. విజయవంతం చేయాలి

క్రోసూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజాసమస్యల పరిష్కారానికి వినూత్న రీతిలో చేపడుతున్న వంద గ్రామాలు - వంద రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ నాయకులు కంచేటి సాయిబాబు కోరారు. ఆదివారం నుంచి ఎర్రబాలెంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీడీపీ జిల్లా నాయకులు కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు.

కిరాణా దుకాణాల్లో కనిపించని ధరల పట్టిక

క్రోసూరులోని కిరాణా దుకాణాల వద్ద గాని, ఇతర వ్యాపార సంస్థల వద్దగాని ధరల పట్టికలు కానరావటం లేదని ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి నాయకులు గార్లపాటి దాసు శనివారం కలెక్టర్ కృతికా శుక్లాకు ఫిర్యాదు చేశారు. తగ్గించిన జీఎస్టీ ఫలితాలు కూడా ప్రజలకు అందటం లేదన్నారు.తనిఖీలకు వచ్చిన అధికారులు నామమాత్రపు కేసులు నమోదుచేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అధికారులు ధరల పట్టికలు ఏర్పాటు చేయించి జీఎస్టీ ఫలితాలు ప్రజలకు అందించాలని, వ్యాపారుల దోపిడీని అరికట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు దాసు తెలిపారు.

సీనియర్ కాంగ్రెస్ నేత కోటేశ్వరరావు మృతి

క్రోసూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందిగం కోటేశ్వరరావు(75) శనివారం మరణించారు. కోటేశ్వరరావు మృతికి ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్, పలువురు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, వైసీపీనాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

టీడీపీ బీసీ నాయకుడి మృతికి సంతాపం

క్రోసూరుకు చెందిన టీడీపీ బీసీ నాయకులు బాలినేని బాబూరావు మృతికి పలువురు టీడీపీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఫోన్ ద్వారా బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు టీడీపీ నాయకులు బాబూరావు మృతదేహంపై పూలదండలు వేసి నివాళులర్పించారు. కాంద్రు కాశయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ దుద్దుల యోహాన్, మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటేశ్వరరావు తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు.

నేడు సత్యసాయి శతజయంతి వేడుకలు

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) స్థానిక షిర్డీసాయి పర్తిసాయి కపోతేశ్వర ధ్యానమందిరంలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఆదివారం జరుగుతాయని సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు చేకూరి జాజిబాబు తెలిపారు. ఉత్సవాలలో ఉదయం కాకడ హారతి, షిర్డీసాయిబాబాకు మహాస్నానం, హనుమాన్ ఛాలీసా పారాయణం, పేదలకు వస్త్రదానం, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

బాల్య ఆరంభ విద్యపై అవగాహన ఉండాలి

అచ్చంపేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తల్లి గర్భంలో శిశువు మొదలైనప్పటి నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేంత వరకు తల్లులు అవగాహన కలిగివుండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కే పద్మ అన్నారు. శనివారం చిగురుపాడు - 1 అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య ఆరంభ విద్యపై తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ టీచర్ దుద్దుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన

నకరికల్లు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ కే పుల్లారావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీ తుమ్మా కొండారెడ్డి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

బెల్లంకొండ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ ఊరిచివర ఉన్న శివాలయంలో శనివారం పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు కంచేటి సాయి బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం సమీపంలో గత నెలరోజుల నుంచి అయ్యప్పస్వాములకు సద్ది ఏర్పాటుచేశారు. దీనిలో భాగంగానే అన్నదానానికి తన వంతు సహకారం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి మస్తాన్‌షరీఫ్, నలజాల సద, వెన్నా వెంకటరెడ్డి, మొగల్ జాన్, మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, నల్లమేకల లక్ష్మీనారాయణ, తమ్మిశెట్టి సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు సద్ది

పెదకూరపాడు: పెదకూరపాడులోని శివాలయంలో అయ్యప్ప స్వామి, శివమాల, భవానీమాల ధారులకు శనివారం లగడపాడు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు సతీమణి లావణ్య దంపతులు సద్ది ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రాజేంద్ర పాల్గొన్నారు.

మరకత లింగ చంద్రమౌళీశ్వరునికి మహా పూర్ణాహుతి

● ముగిసిన కార్తికమాస పూజలు


నరసింగపాడులో మరకత లింగ చంద్రమౌళీశ్వరుని విశ్వరూప దర్శనం

నకరికల్లు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నరసింగపాడులోని గంగా అన్నపూర్ణ సమేత మరకత లింగ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శనివారం భక్తులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహా పూర్ణాహుతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరకత లింగ చంద్రమౌళీశ్వరునికి విశేషాభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. మహిళలు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. స్వామి విశ్వరూప దర్శనం చేసేందుకు భక్తులు పోటీపడ్డారు. కోనేరులో త్రిశూల స్నాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసశర్మ నిర్వహించారు. కార్యక్రమంలో తిరువీధుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.


నరసింగపాడు కోనేరులో త్రిశూల స్నానమాచరిస్తున్న భక్తులు


తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్

వెల్దుర్తి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పలపాడులో గల కామినేని బజారులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. ఏమరుపాటున ఎవరైనా చేయి పైకెత్తితే తగిలే ప్రమాదముంది. దీంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పై మండలంలో గ్రామసభలు

అచ్చంపేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో 2026-27 సంవత్సరానికి సంబంధించి కొత్త పనుల ఆమోదం కొరకు గ్రామసభలు నిర్వహించినట్లు ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటుచేశారు. గ్రామ సభల్లో ఉపాధి పథకంలో పారదర్శకంగా పనులు జరగటం, రెండు పూటలా ముఖ ఆధారిత హాజరు తీసుకుంటామన్నారు. ఈకేవైసీ కూడా త్వరగా పూర్తిచేయాలన్నారు. తొలగించిన జాబ్ కార్డుల వివరాలను గ్రామ సభలో తెలియ జేశారు. అభ్యంతరాలు ఉంటే మళ్లీ తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రామసభల్లో ఎంపీడీవో కే శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో మురళీకృష్ణ, కూటమి నేతలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బాల బాలికలకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలి

పెదకూరపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బాలబాలికలకు చిన్ననాటి నుంచే అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ నీలి ధనలక్ష్మి అన్నారు. పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం గుడ్ షపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో బాలల హక్కులు, పిల్లలు, యువతులపై జరుగుతున్న హింసపై ఎన్‌జీవో ప్రతినిధులతో సెమినార్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గుడ్ షపర్డ్ సంస్థ మిషన్ డెవలప్‌మెంట్ మేనేజర్ సంజయ్ మాట్లాడారు. ఎంపీడీవో కుర్ర శివలీల మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫోన్‌లకు, ఇంటర్నెట్‌కు దూరంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ బచ్చన్ బచావో స్టేట్ కో-ఆర్డినేటర్ తిరుపతిరావు, సంస్థ కో-ఆర్డినేటర్ సిస్టర్ యాంటో, సిబ్బంది, పీఎస్‌లు, వీఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మాచర్ల రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 4వ వార్డుకు చెందిన డి.లక్ష్మీ అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నేతలు లక్ష్మీ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చంటి, పులుసు రఘునాథరెడ్డి, నాగిరెడ్డి, గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో అభివృద్ధి పనులు

గురజాలటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని గంగవరం గ్రామం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గంగవరం గ్రామ శివారు లక్ష్మీ గంగవరం నుంచి గురజాల వెళ్లే రహదారి సుమారు రెండున్నర కి.మీ., ఇందులో ఒకటిన్నర కి.మీ.ల రహదారిని గ్రావెల్‌తో రోడ్డు వేస్తున్నారు.

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ

పిడుగురాళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సత్య మందిరం అభివృద్ధి కమిటీ చైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, కొత్త రఘురామయ్య, ఉన్నం ఆంజనేయులు, పసుమర్తి సుబ్రహ్మణ్యం, జూలకంటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు దంపతులు ఘనంగా సన్మానించారు.


పూజా కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పార్టీ నేతలు

ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆర్థికసాయం

విజయపురిసౌత్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలంలోని చింతలతండాలో ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రూ.2లక్షలను అందించారు. ఎన్నికల హామీ మేరకు ఎమ్మెల్యే ఈనగదును టీడీపీ మండల నేతల ద్వారా పంపించగా శనివారం నేతలు కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.


నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తున్న టీడీపీ నేతలు

విద్యార్థులకు బహుమతులు అందజేత


బహుమతులతో ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

మాచర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యాన జరిగిన యువజనోత్సవాల్లో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం రాత్రి పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో బహుమతులను అందించారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 350మందికి పైగా విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో కేసీపీ యూనిట్ హెడ్ వెంకటరమణ, జిల్లా 3150 అవార్డు కమిటి చైర్మన్ పంగులూరి విష్ణుబాబు, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కాళంగి నాగేశ్వరరావు, కన్వీనర్ ఇక్కుర్తి శంకర్, అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్య, న్యూజనరేషన్ డైరెక్టర్ అన్నపురెడ్డి నాగార్జునరెడ్డి, తిర్లిక శ్రీనివాసరావు, ఈవో సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.75 లక్షలు విడుదల

రెంటచింతల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో పల్లె పండుగ ఫేజ్-2లో మండలానికి రూ.2.50 కోట్లు మంజూరవగా అందులో రూ.75 లక్షలను రెంటచింతలకు కేటాయించినట్లు మాజీ ఉప ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి తెలిపారు. శనివారం అంబేడ్కర్ కాలనీలో రూ.15 లక్షలు విలువ చేసే సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో శౌర్రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఇన్నారెడ్డి, దానయ్య, జ్ఞానయ్య, సామ్యేలు, శిలువరాజు, థామస్, మల్లయ్య, సొసైటీ చైర్మన్ తుమ్మా జోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీ నేత సుమంత్‌రెడ్డి



స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఆధార్ సేవలు

మాచర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన పట్టణంలోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో శనివారం ఆధార్ సేవలు చేపట్టారు. ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి చిన్నారులకు, సుగాలీ పిల్లలకు ఆధార్ కార్డులను తీయించారు. రెండు రోజులపాటు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోవిందరెడ్డి అన్నారు.

చిన్నారులకు ఆధార్‌లు తీయిస్తున్న గోవిందరెడ్డి

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం శనివారం నాటికి 584.20 అడుగులు ఉంది. ఇది 295.12 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3972 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 21,193 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్‌ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 36,765 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 36,765 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల...

అచ్చంపేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 43.35 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి ఆరు వందల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద 3600 క్యూసెక్కులు పవర్ జనరేషన్ ద్వారాను, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ.. ఒకరి మృతి


కాటూరి పరిపూర్ణాచారి మృతదేహం

రెంటచింతల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మండలంలోని గోలి గ్రామ నాగమయ్య స్వామి దేవాలయం వద్ద శనివారం సాయంత్రం జరిగింది. ఎస్‌ఐ సీహెచ్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా హాలియాకు చెందిన కాటూరి పరిపూర్ణాచారి (35) గురజాల మండలం గొట్టిముక్కలలో తన చెల్లెలు ఇంటికి వెళ్లి తిరిగి ప్రయాణమవగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య సంపూర్ణ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా రెంటచింతల మెకానిక్ నరేంద్రకు గాయాలు కావడంతో 108లో మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిపూర్ణాచారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

దుర్గి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో దుర్గి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. హైస్కూల్‌కు చెందిన శ్రీలక్ష్మి ప్రసన్న, కొప్పుల మధులత, అందుగుల మంజుల, మోక్ష అర్చన, నిత్యశ్రీ, తులసి, పూజశ్రీలు బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ హనుమంతురావు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, జీసీహెచ్ అనంతరామయ్య, ఆలేటి రమేష్, కృష్ణయ్య, కరీం, రమాదేవి, హబీబున్నీసా, ప్రసాద్, వేణు, సునీత తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పిడుగురాళ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కలెక్టర్ కృత్తికాశుక్లా ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ శిబిరంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ అందించిన సర్టిఫికెట్లను తహసీల్దార్ మధుబాబు సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుబాబు, డిప్యూటీ తహసీల్దార్ శర్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్డపల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు, శ్రీనివాసరెడ్డి, బూదెయ్య, ఉదారు నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు, డీటీ సుబ్బారావు, శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో తహసీల్దార్ మధుబాబు, సిబ్బంది, పార్టీ శ్రేణులు

పెదకూరపాడు ఎమ్మెల్యే ప్రవీణ్ షెడ్యూల్



ఎమ్మెల్యే ప్రవీణ్ పర్యటన వివరాలు తెలిపే కరపత్రం

పెదకూరపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పెదకూరపాడు ఎమ్మెల్యే ఈనెల 23వ తేదీ ఆదివారం సాయంత్రం నుంచి వంద రోజులు వంద గ్రామాల పర్యటన పేరుతో ప్రారంభించే కార్యక్రమ వివరాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం తెలిపారు. ముందుగా పర్యటించే ప్రతి గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి 10:30 గంటల వరకు గ్రామ సచివాలయానికి వెళ్లి కార్యాలయాన్ని పరిశీలిస్తారు. 11 గంటల వరకు సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తారు. 11 గంటల నుంచి పీ-4, పీజీఆర్ఎస్ అమలుపై అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 2 గంటల నుంచి 3 గంటల వరకు ప్రజలతో మమేకమవుతూ గ్రామస్తుల ఇంట్లోనే భోజనం చేస్తారు. సాయంత్రం 3 గంటల నుంచి 4 వరకు ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి 4 గంటలనుంచి 5:30 గంటల వరకు గ్రామంలోని అవసరమైన గృహాలకు వెళ్లి సంబంధిత కుటుంబాలను కలుస్తారని వివరించారు.

అమరేశ్వరునికి కార్తికమాసం ఆదాయం రూ1.58 కోట్లు

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాసంలో భక్తుల ద్వారా వివిధ రూపాలలో రూ1,57,82,956 ఆదాయం లభించినట్లు ఈఓ రేఖ తెలిపారు. శనివారం జరిగిన హుండీల లెక్కింపులో రూ50,33,802 ఆదాయం రాగా ప్రత్యేక దర్శనాల ద్వారా రూ46,86,050, అభిషేకాల ద్వారా రూ.14,91,900, పరోక్ష అభిషేకం ద్వారా రూ13,95,000, లడ్డుప్రసాదం ద్వారా 3,02,900, విరాళాలు ఇతర సేవల ద్వారా రూ 1,95,425 ఆదాయం లభించింది. ఈ సంవత్సరం ఉచిత బస్సులు ద్వారా భక్తులు రాకపెరిగినప్పటికి గత సంవత్సరం కంటే రూ.26లక్షల ఆదాయం తగ్గింది. హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని కోటప్పకొండ దేవస్థాన ఈఓ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఈఓ రేఖతోపాటు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, సేవాసంస్థల సభ్యులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన

మాచవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోర్జంపాడులో బీసీ బాలుర హాస్టల్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు శనివారం స్థల పరిశీలన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మోర్జంపాడులో బీసీ బాలుర హాస్టల్ ప్రైవేట్ భవనంలో కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు సిబ్బందితో మోర్జంపాడు గ్రామంలో కమ్యూనల్ సైట్‌కు సంబంధించి సుమారు 35 సెంట్ల ఖాళీ స్థలాన్ని గుర్తించారు. నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్టు తెలిపారు.


స్థల పరిశీలన చేస్తున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు తదితరులు

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

విజయపురిసౌత్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోటరీ యువజనోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల నిర్వహించిన పలు పోటీల్లో మాచర్ల మండలం ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభను కనబరిచారు. వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, చెస్, క్విజ్, డ్యాన్స్‌బేబి డ్యాన్స్, రన్నింగ్ రేస్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్ పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం మాచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దుర్గాభవాని, పీడీ మాధురి, సుగంధ తదితరులు పాల్గొన్నారు.

స.హ. చట్టాన్ని ఉపయోగించుకోవాలి

దాచేపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకోవాలని, తద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే కార్యక్రమాల గురించి తెలుస్తుందని సీడీపీవో అపరంజి జ్యోత్స్న వివరించారు. శనివారం మండలంలోని మాదినపాడు గ్రామంలో స.హ. చట్టం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జ్యోత్స్న మాట్లాడుతూ ప్రభుత్వ విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి ప్రజలకు ఈ చట్టం ద్వారా సమాచారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు కే శ్రీలత, అరుణశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాదినపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీవోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు

గుండ్లపాడులో రీసర్వే

వెల్దుర్తి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వే మండలంలోని గుండ్లపాడులో శరవేగంగా జరుగుతోంది. రీసర్వేను శనివారం తహసీల్దార్ రాజశేఖర్‌నాయక్ పరిశీలించి మాట్లాడారు. రీసర్వే వలన రైతులకు ఖచ్చితమైన సరిహద్దుల ఏర్పాటుతోపాటు ఎన్నోఏళ్లుగా ఉన్న భూ సమస్యలకు చెక్ పెట్టినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో గురజాల డివిజనల్ సర్వేయర్ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

రేపటి నుంచి యోగా శిక్షణ శిబిరం

నరసరావుపేట టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి పట్టణంలోని రావిపాడు రోడ్డులో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని జల్లి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఉదయం 9 నుంచి 7 గంటల వరకు 28 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. అదనపు సమాచారం కోసం 9247191553ను సంప్రదించాలన్నారు.

13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయాధికారిగా శ్యాంబాబు

నరసరావుపేట లీగల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నరసరావుపేట 13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయాధికారిగా బాపట్ల ఆరో జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయాధికారి శ్యాంబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ నుంచి బదిలీపై అనంతపురం వెళ్తున్న న్యాయాధికారి డాక్టర్ నేతి సత్యశ్రీ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

నేడు కంటి వైద్యశిబిరం

చిలకలూరిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల కోసం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు టీఎన్‌టీయూసీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, అద్దంకి వర ప్రసాదరావులు శనివారం తెలిపారు. శంకర కంటి ఆస్పత్రి, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించే ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభిస్తారని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులే కాకుండా ఇతరులు కూడా శిబిరానికి వచ్చి సేవలు పొందవచ్చునని వారు వివరించారు.

అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

చిలకలూరిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురుషోత్తపట్నం అడ్డరోడ్డు సెంటర్లో ఉన్న అన్న క్యాంటీన్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్ శుభ్రత, భోజన నాణ్యత, లబ్ధిదారులకు అందించే సేవలను ఆయన పరిశీలించారు. సేవలను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు.

వైసీపీ అధ్యక్షుడిగా సుబ్బారావు

కారుమంచి(శావల్యాపురం), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి లో వైసీపీ గ్రామకమిటీ ఎన్నికను శనివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ బోడెపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షుడిగా పూట్ల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

హత్య కేసులో నలుగురి అరెస్టు


నిందితుల వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ హనుమంతరావు

నరసరావుపేట లీగల్, నవంబరు 22, (ఆంధ్రజ్యోతి): స్వల్ప వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడి చేసి హతమార్చిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ ఎం హనుమంతరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుడు ఈపూరు మండలం అంగుళూరు గ్రామానికి చెందిన అచ్చుకట్ల రాంబాబు ఈనెల 10వ తేదీ సాయంత్రం సమయంలో వినుకొండ పట్టణంలో ఓ మద్యం షాపు వద్ద ఉమ్మి వేశాడు. అక్కడే ఉన్న నిందితులు తమను చూసి ఉమ్మినట్లు భావించి వాగ్వాదానికి దిగారని అన్నారు. ఈ నేపథ్యంలో మృతుడు రాంబాబు నిందితుల్లో ఒకరిపై ఓ దెబ్బ వేయడంతో నిందితులు నలుగురు రాంబాబుపై దాడి చేశారన్నారు. తీవ్ర గాయాలు పాలైన రాంబాబు చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడన్నారు. చికిత్స పొందుతూ ఈనెల 13వ తేదీన మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటన సంబంధించి సీసీ ఫుటేజ్ సహాయంతో నిందితులను శనివారం ఉదయం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులలో ఇద్దరు మైనర్లు కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు. వారిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో వినుకొండ పట్టణ సీఐ బి.ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే


అన్నవరం సమీపంలో కోతకు గురైన రహదారి

రొంపిచర్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసరావుపేట నుంచి రొంపిచర్ల వెళ్లే రహదారిలో రెడిమిక్స్ వద్ద కాలువ ఉంది. కాలువ వద్ద ఉన్న రహదారి కోతకు గురైంది. రహదారి అంచున కాలువ ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కొద్ది రోజుల క్రితం లారీ ఢీకొని ట్రాక్టర్ కాలువలో బోల్తా పడింది. ద్విచక్ర వాహనదారులు అన్నవరం వైపు నుంచి నరసరావుపేటకు వెళ్లేటప్పుడు రహదారి చివరకు వస్తే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి కాలువ వద్ద మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అమరేశ్వరుడి కార్తికమాసం ఆదాయం రూ1.58 కోట్లు

అమరావతి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసంలో భక్తుల ద్వారా వివిధ రూపాలలో రూ1,57,82,956 ఆదాయం లభించినట్లు ఈవో రేఖ తెలిపారు. లెక్కింపు కార్యక్రమాన్ని కోటప్పకొండ దేవస్థాన ఈవో చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పన

● బ్రోచర్ ఆవిష్కరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ


నూతన వంతెనను ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన తదితరులు

వినుకొండటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తమ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని, నైపుణ్య శిక్షణ పొంది ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వినుకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తమ్మాజీరావు, అడిషనల్ అధికారి సీహెచ్ రామాంజనేయులు, వినుకొండ సమన్వయకర్త జానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్పీ కాలువపై వంతెన ప్రారంభం

పట్టణంలోని ఎన్ఎస్పీ పెరుమాళ్ళపల్లి మేజర్ కెనాల్‌పై నూతనంగా నిర్మించిన వంతెనను జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరిందని, చిన్న బ్రిడ్జి కావటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, కొత్తపేట, సిద్దార్థనగర్ వాసులతో పాటు పట్టణ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి అధికారంలోకి రాగానే 20లక్షల నిధులు కేటాయించి కాలువపై పెద్ద వంతెన నిర్మాణం చేపట్టారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర హైవేపై గుంతలకు మరమ్మతులు

పట్టణంలోని వినుకొండ- కారంపూడి రాష్ట్ర హైవేపై భారీగా ఏర్పడిన గుంతల వల్ల వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మరమ్మతుల పనులను జీవీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో 10లక్షల కోట్లు అప్పులు చేసి అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. ఐదేళ్లగా కొత్త రోడ్లు వేయడం అటు నుంచి పాత రోడ్లకు మరమ్మతులను కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో వాహన రాకపోకలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మరమ్మతులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజలో జీవీ

పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లో లగడపాటి వెంకట్రావు కుమారుడు లగడపాటి అంజయ్య ఇంటి ఆవరణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, భక్తులు జీవీకి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

రైతులు క్లస్టర్ విధానం అవలంభించాలి

● కలెక్టర్ కృతికా శుక్లా



విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు

నరసరావుపేట టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతులు ప్రాంతాలను బట్టి క్లస్టర్ విధానంలో పంటలు సాగు చేయడం ద్వారా రైతులు లాభాలు ఆర్జించవచ్చునని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదుల పరి ష్కార వేదిక నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో రైతులకు మునగ విత్తనాలు, సంక్షేమ హాస్టళ్లకు కంప్యూటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక పంట ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వరకు అన్నీ ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండటం వల్ల రైతులకు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే దీర్ఘకాలంలో మెరుగైన లాభాలు దక్కుతాయన్నారు.

వసతి గృహాలకు కంప్యూటర్లు, దుప్పట్లు

అనంతరం సీఎస్సార్ నిధులతో ఇన్ఫోసిస్ ద్వారా అందజేసిన కంప్యూటర్లు, దుప్పట్లను సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు కలెక్టర్ కృతికా శుక్లా పంపిణీ చేశారు. విద్యార్థులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు, ఎస్సీ, ఎస్టీ పరిష్కార వేదికకు అందిన 11అర్జీలకు సత్వర పరిష్కారాలు చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ సూరజ్ ధనుంజయ్, డీఆర్‌వో మురళి, డీఆర్‌డీవో పీడీ ఝాన్సీ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

బొల్లాపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిగనుముల గ్రామంలో సర్వే నెంబరు 430లో 170 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీ కోటానాయక్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలోని పేదలకు భూమి లేకుండా వలస పోయే వారికి కేటాయిస్తే తండాలో ఉండి వ్యవసాయం చేసుకొని బతికే అవకాశం ఉంటుందని వినతిపత్రంలో విన్నవించారు. కార్యక్రమంలో గిరిజన సంయుక్త రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ శ్రీనునాయక్, పీడీఎఫ్ నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, గిరిజన నాయకులు అంజీ నాయక్, రాంబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ఎల్‌సీడీసీ సర్వేలో నోడల్ అధికారి ఉషారాణి


ఇంటింటి సర్వే చేస్తున్న లెప్రసీ విభాగం రాష్ట్ర నోడల్ అధికారి ఉషారాణి తదితరులు

యడ్లపాడు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): లెప్రసీ విభాగం రాష్ట్ర నోడల్ అధికారులు డాక్టర్ జె.ఉషారాణి, డాక్టర్ ఎన్ జయరామ కృష్ణలు శనివారం మండలంలో పర్యటించారు. ముందుగా యడ్లపాడులోని పీహెచ్‌సీని సందర్శించిన ఆమె వైద్యాధికారులతో సమావేశమై మండలంలో జరుగుతున్న లెప్రసీ వ్యాధి అనుమానితుల సర్వే(ఎల్‌సీడీసీ) వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కారుచోల, యడ్లపాడు-1 గ్రామసచివాలయం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో జరుగుతున్న ఇంటింటి ఎల్‌సీడీసీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌సీడీసీ సర్వే చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సర్వే బృందాలకు సహకరించి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆమె వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి భరద్వాజ, డాక్టర్ ప్రభాకరరావు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

● నాదెండ్ల : మండలంలోని గణపవరం ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న లెప్రసీ బాధితుల సర్వేపై వివరాలను నోడల్ అధికారి ఉషారాణి తెలుసుకున్నారు. ఆమెతో పాటు జూనియర్ మెడికల్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్యాధికారి కవితాదేవి, ఎడ్యుకేటర్ అంజమ్మ, సూపర్‌వైజర్లు ఉన్నారు.

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం


ఎన్‌సీసీ క్యాడెట్‌లు నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్యఅతిథులు ఎన్ఎస్ పరమార్, నాగసరపు సుబ్బరాయ గుప్త తదితరులు

నరసరావుపేట టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ అధ్యక్షతన 77వ ఎన్‌సీసీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చీరాల 23 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పరమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ పరమార్ మాట్లాడుతూ భారతదేశం యువత కోసం స్థాపించిన ఎన్‌సీసీ ఆర్గనైజేషన్ నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఎక్కువ మంది యువత ఎన్‌సీసీలో చేరి దేశసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్యఅతిథి మాజీ మున్సిపల్ చైర్మన్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ, సమాజసేవ, శారీరక దృఢత్వం కోసం ఎన్‌సీసీలో చేరాలని కోరారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్స్ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన కల్నల్ ఎన్ఎస్ పరమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీ శ్రీనివాససాయి, 23 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ రనబీత్ సింగ్, బెటాలియన్ హవల్దార్ మేజర్ రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ బీఎస్ఆర్‌కే రాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రికోటేశ్వర స్వామి ఆదాయం రూ.2.18 కోట్లు

నరసరావుపేట రూరల్ (కోటప్పకొండ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన హుండీలను దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, సేవాసంఘం సభ్యులు లెక్కించగా రూ.2.18 కోట్లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహక కార్యదర్శి దాసరి చంద్రశేఖరరావు తెలిపారు. ఆలయ ఈవో వివరాల ప్రకారం ఆలయంలో కార్తిక మాసంలో స్వామికి అభిషేకాలపై రూ.17,55,500, శీఘ్రదర్శనంపై రూ.19,46,200, ప్రత్యేక దర్శనాలకు రూ.10,73,600, వీఐపీ దర్శనాలకు రూ.10,800, కార్తీక మాస పరోక్ష పథకాలపై రూ 44,78,000, ప్రసాదాలపై రూ.43,30,005, హుండీలపై రూ.57,34,926, ఇతర ఆదాయాలు రూ.5,92,756, అన్నదానాలకు విరాళంగా రూ.19,34,369, ఇతర విరాళంపై రూ.20,232 మొత్తం రూ.2,18,76,388 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహక కార్యదర్శి తెలి పారు.

లేజర్ రన్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌కు ముప్పాళ్ళ విద్యార్థి


గమిడి సవిత

ఈపూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దక్షిణాఫ్రికాలో జరుగు వరల్డ్ చాంపియన్ షిప్ లేజర్ రన్ పోటీలకు ఈపూరు మండలం, ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థిని గమిడి సవిత పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. సవిత ఈ నెల ఒకటో తేదీన అమృత్‌సర్‌లోని గురునానకదేవ్ యూనివర్సిటీలో జరిగిన పోటీల్లో ఆల్ ఇండియా అంతర్ కళాశాలలో జట్టు తరఫున ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయి చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. డిసెం బర్ 8 నుంచి 13వ తేదీ వరకు దక్షిణాఫ్రికాలో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్ లేజర్ రన్‌లో పాల్గొంటుందన్నారు.

మహిళల బాస్కెట్ బాల్ పోటీలు

మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీల్లో అంతర కళాశాల మహిళల బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఏఎన్‌యూ పరిధిలోని అంతర కళాశాలలకు జరుగు పోటీల్లో ప్రతిభ కనబరిస్తే డిసెంబర్ 29న బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో పాల్గొంటారని తెలిపారు.

విప్రోలో ఉద్యోగాలకు ఎన్ఈసీ విద్యార్థులు

నరసరావుపేట రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక నరసరా వుపేట ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న 15 మంది విద్యార్థులు ప్రముఖ ఐటీ సంస్థ విప్రోలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు అభినందించారు.

25 నుంచి వాలీబాల్ పోటీలు

నరసరావుపేట టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఈ నెల 25 నుంచి వాలీబాల్ పోటీలు జరుగుతాయని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల పురుషుల వాలీబాల్ పోటీలు, యూనివర్సిటీ సెలెక్షన్స్ ఈ నెల 25, 26, 27 తేదీల్లో నిర్వహిస్తారన్నారు. ఈ వాలీబాల్ పోటీలను చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఏఎన్‌యూ రెక్టార్ రామినేని శివరామప్రసాద్ ప్రారంభిస్తారన్నారు. టోర్నమెంట్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కింద ఉన్న అన్ని అనుబంధ కళాశాలలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆధునిక విద్యావిధానంతో బోధించాలి

● ఎంఈవో లలితకుమారి

శావల్యాపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు తరగతి గదుల్లో ఆధునిక విద్యావిధానాన్ని అనుసరించి విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠ్యాంశాలను బోధించి వారిని తీర్చిదిద్దాలని ఎంఈవో పుసులూరి లలితకుమారి అన్నారు. స్థానిక జడ్పీపాఠశాల్లో క్లస్టర్ చైర్మన్ బొడ్డపాటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో టీచర్ చెంచులక్ష్మి టీఎల్ఎంలను ఉపయోగించి ఆధునికరీతిలో పాఠ్యాంశాలను బోధించి అందరినీ ఆకట్టుకొన్నారు. ఎంఈవో లలితాకుమారి మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎంలు 3 రోజులు వరుసగా పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులను ఇళ్ళకెళ్లి కలసి కారణాలు తెలుసుకొని వారు పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలవారీగా విద్యార్థుల ఎస్ఏ-1 గ్రేడ్‌లను పరిశీలించారు. క్లస్టర్ సెక్రటరీ బిక్కా రాజారమేష్, రిసోర్స్‌పర్సన్ రవికుమార్, సీఆర్పీ కొండలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరాజుపల్లిలో 'కేర్'ర్యాలీ


బొమ్మరాజుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు

ఈపూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం కేర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిస కావద్దని అన్నారు. మద్యపానం, నాటు సారా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ కే శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

● బొల్లాపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేమిడిచర్ల జడ్పీ హైస్కూల్లో బొల్లాపల్లి ఎస్ఐ యాంటిడ్రగ్స్, సైబర్ క్రైం, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి నగరోత్సవం

చిలకలూరిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక చిన్న పసుమర్రు పరిధిలో ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల మహోత్సవంలో భాగంగా నగరోత్సవ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను వాహనాలపై ఉంచి నగరోత్సవ కార్యక్రమాన్ని ఆలయకమిటీ చైర్మన్ వెల్లంపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని పండరీపురం, గాంధీపేట, మెయిన్ రోడ్డు మీదుగా నగరోత్సవం కొనసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరీముల్లా, జనసేన నేత రాజా రమేష్, నవతరం పార్టీ నేత రావు సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాలు శుభ్రం


విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త తొలగించిన దృశ్యం

ఎఫెక్ట్

నరసరావుపేటరూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): 'నిర్లక్ష్యం అల్లుకుంటుంది' కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు ఎన్‌టీఆర్ కాలనీలో, పట్టణంలోని రాజీవ్‌గృహకల్ప, సత్తెనపల్లిరోడ్డులో పలు చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అపరిశుభ్రంగా ఉండటం, పిచ్చిచెట్లు ఏపుగా పెరిగి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అల్లుకుపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి ఆయా ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఉన్న చెత్తను, మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్వామిత్వ గ్రామసభలను సద్వినియోగించుకోవాలి

● ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి

నరసరావుపేట రూరల్(కాకాని), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజలందరూ గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వామిత్వ గ్రామసభలను సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి తెలిపారు. నరసరావుపేట మండలం కాకానిలో నిర్వహిస్తున్న స్వామిత్వ గ్రామసభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో ప్రతి ఇల్లు, ఖాళీ ప్రదేశాల కొలతలను మ్యాప్‌లో నమోదు చేశారని వాటిలో పేర్లు, కొలతలు తప్పులు ఉంటే గ్రామసభల్లో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలందరూ సరిచేయించుకోవాలని.. లేకపోతే పేర్లు, కొలతలు మ్యాప్‌లో అలాగే ఉంటాయని తెలిపారు. తప్పనిసరిగా ప్రజలందరూ గ్రామసభలను వినియోగించుకోవాలని సూచించారు.



పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అభ్యర్థించిన వారికి సమాచారం అందివ్వాలి

● ఐసీడీఎస్ సీడీపీవో కాంతకుమారి

నరసరావుపేట రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అధికార యంత్రాంగంతో పారదర్శకత, జవాబుదారితనం కలిగి ప్రతి ఉద్యోగి తన పరిధిలో ఉన్న సమాచారాన్ని అభ్యర్థించిన వారికి అందజేయాలని, బాధ్యతగా ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎన్ కాంతకుమారి తెలిపారు. సమాచారహక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నరసరావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు నిండిన సందర్భంగా శనివారం ఉదయం అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీడీపీవో కాంతకుమారి పాల్గొన్నారు. వ్యక్తిగత వివరాలు వెల్లడించకుండా సున్నిత అంశాలను వెల్లడించకుండా అవసరమైన సమాచారాన్ని మాత్రమే ఈ చట్టం ద్వారా అందించాలని సూచించారు. చట్టంలో ఉన్న ప్రాథమిక సమాచారం, సెక్షన్ల గురించి వివరించారు. అనంతరం జొన్నలగడ్డ, ములకలూరు సెక్టార్ కార్యకర్తలచే ర్యాలీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పి.జోత్స్న మేరి గోల్డ్, ఎం.వాణి, జి.పార్వతి, ఎం.జోజమ్మ, కుమారి, ఎస్‌కే షమ్మీ, ఎస్‌కే గౌస్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిల భారత శిబిరానికి గణపవరం విద్యార్థులు


కే ప్రసన్న | వీ జశ్వంత్

నాదెండ్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు అఖిల భారత ఎన్‌సీసీ శిబిరానికి ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరగనున్న అఖిల భారత రాక్ క్లైంబింగ్ క్యాంపు 2025కు ఇద్దరు ఎన్‌సీసీ క్యాడెట్లు కల్వ కుంట్ల ప్రసన్న, వీ జశ్వంత్‌లు ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం కృష్ణానాయక్, ఎన్‌సీసీ అధికారి మహమ్మద్ రసూల్, ఉపాధ్యాయులు కే కోటేశ్వరరావు, జీ శ్రీనివాసరావు, రత్నరాజు, సునీల్ తదితరులు అభినందించారు.

ఘనంగా సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

నరసరావుపేట టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేటలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సత్యసాయిబాబా ఆదర్శాలను అనుసరించి సేవా భావాన్ని ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. అయన బోధనలో ప్రధానమైనది అన్నదానం అన్నారు. సత్యసాయి భక్తులు, శ్రీసత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో 150 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, భక్తులు, దివ్య మందిర కార్యకర్తలు పాల్గొన్నారు.

● వినుకొండటౌన్: భగవాన్ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు నాలుగో రోజు శనివారం పట్టణంలోని కొత్తపేట సత్య సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మందిరం నుంచి పట్టణ పురవీధుల నందు స్వామివారి ఊరేగింపు మధ్యాహ్నం జాషువా కళాప్రాంగణం నందు శ్రీసత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. మున్సిపల్ శాని టరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయెల్ మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి స్వామి వారి పేరు మీదగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో స్వామి సేవకులు సాయి, ప్రసాద్, చరణ్, తేజ, శివ, కృష్ణ, శ్రీని వాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

